నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 20
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# చేపలకు కోళ్ల వ్యర్ధాలు..... పట్టించుకోని అధికారులు







**-ఈ చేపలు తింటే క్యాన్సర్లు**

**-మామూళ్లు మత్తులో మత్స్యశాఖ**

**-దారి పొడవున దుర్గంధం**

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్)**

**మామూళ్ళ మత్తులో మత్స్యశాఖ కళ్ళు మూసుకోవడం ప్రజల పాలిట శాపం గా మారి పోయింది. కోళ్ల వ్యర్థాలు తినే చేపలు తింటే క్యాన్సర్ వ్యాధి వస్తుందని ప్రముఖ వైద్యులు చెబుతున్న మత్స్య శాఖ తమకు నెల మామూళ్లు వస్తే చాలు ప్రజలు ఎలా పోతే తమకు ఎందుకు అంటూ వ్యవహరిస్తున్న వైనమిది.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని పలు మండలాలలో మంచి నీటి చేపలకు కోళ్ల వ్యర్థాలు వేయడం జరుగుతుంది. మంచి నీటి చేపల పెంపు కోసం రైతులు వాటికి తవుడు, పౌష్టికహారం వేయాల్సిఉంది. వీటి రేటు అధికం కావడం తో చేపల రైతులు కోళ్ల వ్యర్థాల పై ఆధారపడుతున్నారు.

**చేపలు తింటే క్యాన్సర్లు.......**

కోళ్ల వ్యర్థాలను తిని పెరిగిన మంచి నీటి చేపలు తింటే క్యాన్సర్ వ్యాధి తో పాటు కిడ్నీ, లివర్, వ్యాధులు వస్తాయని ఆరోగ్య శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. దీనిపై అవగాహన లేని ప్రజలు వాటిని తిని అనారోగ్యం పాలవుతున్నారు. కోళ్ల వ్యాపారులు కోళ్ల ను చంపి మాంసం తీసుకొని మిగిలిన వ్యర్థలను డమ్ము లో వేసి మరగ బెట్టి అమ్ముతున్నారు. వీటిని చేపల రైతులు కొనుగోలు చేసి మంచి నీటి చేపల గుంటల్లో వేస్తున్నారు. వీటిని చేపలు తినడం వలన వాటి మాంసం తింటే రోగాలు వస్తాయని తెలిసిన కూడా గుట్టు చప్పుడు కాకుండా వాటిని ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.

**మాముళ్ళ మత్తులో మత్స్య శాఖ......**

మంచి నీటి చేపల గుంటల్లో కోళ్ల వ్యర్థాలు వేయడం నిషేధం. వాటి పై మత్స్య శాఖ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చేపల గుంటల రైతులు మత్స్య శాఖ లోని పై అధికారుల నుంచి కింది స్థాయి అధికారుల వరకు నెల మామూళ్లు ఇస్తున్నట్లు సమాచారం. ఈ మామూళ్ళ మత్తులో మత్స్య శాఖ అధికారులు చేపల గుంటలు వైపు వెళ్లడం మానివేశారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం, సంగం మండలాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా కనిపిస్తుంది. దీని పై మత్స్య శాఖ కు ఎన్నో పిర్యాదు లు వెళ్లిన వాటిని అధికారులు బుట్టదాఖలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**దారిపొడవున దుర్గంధం..........**

ఈ కోళ్ల వ్యర్థాలను నెల్లూరు పట్టణం నుంచే కాకుండా, చెన్నై, బెంగుళూరు లాంటి నగరాలు నుంచి కూడా తీసుకొని వస్తున్నారు. ఈ వ్యర్థాలు తీసుకొని వెళ్లే వాహనాలు రోడ్డు మీద వెళ్ళుతుంటే ఐదు నిముషాలు పాటు ప్రజలు ముక్కులు మూసుకోవాల్సిందే. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భం లో కూడా చెక్ పోస్ట్ ల నుంచి ఈ దుర్గంధం వాహనాలు వెళుతున్న కూడా ఎవ్వరు పట్టించుకోవడం లేదు. గతం లో బుచ్చిరెడ్డి పాలెం మండలం కాగులపాడు గ్రామం లో ని ప్రజలు ఈ వ్యర్థాల దుర్గంధం తట్టుకోలేక వాహనాలను పట్టుకుని మత్స్య శాఖ కు పిర్యాదు చేస్తే వారు వచ్చి ఇంక మీదట వేయరులే అని సర్ది చెప్పి పంపిన సంఘటనలు కూడా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఈ వ్యర్థాల పై చొరవ తీసుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

## చేరినాడు చూడరో... లక్ష్మీ నరసింహుడు

**-అత్తారింటి నుంచి కోనకు పెంచలస్వామి**

**-గిరిజనవాడలో అంబరాన్నంటిన సంబరాలు**

**-నవ వధూవరులకు గిరిజనుల సారె**

**-ఉత్సవాల అనంతరం తిరిగి అత్తారింటికి.**



**రాపూరు(మేజర్ న్యూస్ )**మండలం లోని గోనుపల్లి గిరిజన వాడలు గోవింద, పెంచల నామస్మరణలతో మారుమోగాయి. తప్పెట్లు,తాళాలు, బాజాభజంత్రీల నడుమ ఉభయ దేవేరులతో కలిసి పెంచల నృసింహుడు బ్రహ్మోత్సవాలు చేసుకునేందుకు అత్తారింటి నుంచి కోనకు పయనమయ్యారు.తొలుత గోనుపల్లి గ్రామంలోని పెంచల ఆలయం నుంచి పల్లకిలో చెంచులక్ష్మి అమ్మవారి ఇంటికి (గిరిజనవాడ)కు చేరుకున్నారు. కొత్త అల్లుడి రాకతో

మిగతా 2లో

## లేబర్ ఇన్సూరెన్స్ ని సద్వినియోగం చేసుకోండి




**నెల్లూరు (మేజర్ న్యూస్ )** — ప్రభుత్వ ఉద్యోగులు తప్ప.

— కూలీలతో పాటు అందరు అర్హులే.

— తెల్ల రేషన్ కార్డు తప్పని సరి.

— ఏడాదికి రూ 22 మాత్రమే.

5 సం రాలు ఒకేసారి చెల్లించాలి,కేవలం 110/-రూ.. మాత్రమే.

— అవగాహన పెంచుకుందాం.

— అందరికీ చేరేలా చేయండి.

1) 18 నుండి 55 years ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు.

2) ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన,ఇతరులైన ఇందులో చేరవచ్చు.

3) రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ జత చేయాలి.

4) బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి.

ప్రయోజనాలు.....

5) పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000/-రులు ఇన్సూరెన్స్

6.అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల

మిగతా 2లో

## పండ్లలో రారాజు మామిడి

**- మార్కెట్ లలో సందడి చేస్తున్న మామిడి.**

**- ఆశించినంత దిగుబడి రాకపోవడంతో రైతన్నలు కుదేలు.**

**- దిగుబడి తగ్గడంతో మామిడికి విపరీత డిమాండ్.**

**- సకాలంలో వర్షాలు లేకపోవడంతో అరకొర దిగుబడి.**



**వింజమూరు (మేజర్ న్యూస్)** నిత్యం మార్కెట్లలో ఎన్నో రకాలు పండ్లు దొరుకుతుంటాయి, కానీ సీజన్లో దొరికే పండ్లలలో మామిడి ఒకటి.ఇవి వేసవి కాలంలోనే ఎక్కువుగా లభ్యమవుతాయి ,ఈ పండ్లను చూడగానే ప్రతి ఒక్కరికి నోరురుతాయి.అందుకే వీటిని రారాజు గా పిలుస్తారు.ఈ పండు తియ్య తియ్యగా, పుల్ల పుల్లగా ఉంటూ కమ్మనైనా రుచిని అందిస్తుంది.ప్రపంచం వ్యాప్తంగా నాలుగు వందల రకాలు మామిడి

మిగతా 2లో

## లేబర్ ఇన్సూరెన్స్ ని సద్వినియోగం చేసుకోండి

రూ.6,00000/-7) ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ,,

8) ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/-రూ,,చొప్పున వచ్చే అవకాశం ఉంది.

9) 1 year పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది.

ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ.చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు.అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ,, అన్నమాట వెంటనే మీరు,మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు,బంధువు లందరిని చేర్పించండి.

ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి. కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్)MPDO/MRO గార్లను సంప్రదించండి.

చివరగా ఒక్క మాట ఈ పథకంలోకి చాలా మంది.....కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు. అది కానే కాదు.తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే... అనారోగ్యంతో బాధపడుతున్నారు.

50 నుండి 60 సం లోపు చనిపోతున్నారు.

## చేరినాడు చూడరో... లక్ష్మీ నరసింహుడు

గిరిజనవాడలో సంబరాలు అంబరాన్నంటాయి. ఇంటికి వచ్చిన అల్లుడికి గిరిజనులు తమ ఆచారం ప్రకారం పుట్టతేనె, ఇంజేటి గడ్డలు, నారె మొలతాడును సారెగా ఇచ్చారు.వాడలోని ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పందిళ్లు, ముగ్గులు వేసి వధూవరులకు ఘన స్వాగతం పలికారు. అత్తారింటికి చేరుకున్న నవవరుడిని (శ్రీవారిని) చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు గిరిజనవాడకు చేరుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ముత్తె దువులు వదూవరులను గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో దేవేరులతో కలిసి కొలువుదీరిన స్వామివారు గ్రామ శివారులోని గొల్లబోయి ఆలయానికి చేరుకుని తొలిదర్శనం గొల్లబోయికి ఇచ్చారు. ఆనంతరం బోయలు పల్లకి మోసుకుంటూ ఆరు కి.మీ కాలినడకన కోనకు వేయ నమయ్యారు. సహజ సిద్ధమైన చల్లని వాతావరణంలో కొద్ది దూరం, ట్యాంకర్లతో పట్టిన నీటితో చల్లబడ్డ రోడ్డుపై మిగిలిన దూరం వందలాది మంది భక్తులతో శ్రీవారు కోనకు చేరారు. ఆలయ ఈవో విజయ సాగర్ బాబు, ప్రధాన అర్చకులు రామయ్యస్వామి, పెంచలయ్యస్వామి,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఇక్కడ ఆరు రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించుకుని తిరిగి స్వామివారు గోనుపల్లికి చేరుకుంటారు.ఈ సందర్భంగా వారంపాటు గోను పల్లివాసులు నియమనిష్టలతో మాంసాహారాలకు దూరంగా ఉంటారు. కాగా పెంచలకోనలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక స్నపన తిరుమంజనం, విశేష పూజలు నిర్వహించారు.

## పండ్లలో రారాజు మామిడి

ఉన్నట్లు సమాచారం, అయితే ఇప్పుడు మామిడి సీజన్ కావడంతో మార్కెట్ లలో మామిడి సందడి చేస్తున్నాయి. ఈ సీజన్లో ఆశించినంత మామిడి దిగుబడులు లేకపోవడంతో, కిలో 100 నుంచి 120 రూపాయల ధర పలుకుతుంది. అయితే పక్వానికి రానీ మామిడి పండ్లను కార్బైడ్ తో మగ్గబెడ్డడం వలన దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు సూచిస్తున్నారు. కార్బైడ్ వాడడం వలన పండు రంగు ఆకర్షణీయంగా కనబడుతూ,తద్వారా వినియోగదారులు విపరీతంగా కొనుగోలు చేస్తున్నారు. కృత్రిమంగా మగ్గబెడుతున్న పండ్ల విక్రయాలను నిరోధించేందుకు అధికార యంత్రాంగం లేకపోవడం పౌర సరఫరా శాఖ అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు సక్రమంగా పనిచేయకపోవడంతో కార్బైడ్ వినియోగం ఇష్టారాజ్యాంగ మారుతుంది. కొంతమంది అక్రమ వ్యాపారాలుకు తెరలేపుతూ, కార్బైట్ తో పండ్లను మగ్గపెట్టి, వ్యాపారం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. చెట్ల నుండి కోసిన లేత మామిడికాయలను కార్బన్ తో మగ్గ పెట్టడం వలన రుచిని కోల్పోతూ, తొందరగా కుళ్ళిపోవడం జరుగుతుంది.

**కార్బైడ్ నిషేధం - కాగితాలకే పరిమితం**

కార్బైడ్ తో మగ్గపెట్టిన పండ్లను తిని వినియోగ ధరలు వ్యాధుల బారిన పడుతుండంతో. ప్రభుత్వం 2012 మార్చి 19 న కార్బైట్ వాడకాన్ని నిషేధించింది. ఈ మేరకు జీవో నెంబర్ 288 ని జారీ చేసింది. ఈ జీవో ను అమలు చేయడానికి ప్రత్యేకంగా చర్యలు లేకపోవడంతో నిషేధం కాగితాలకే పరిమితమైంది. రైతులకు,వ్యాపారులకు, కార్బైడ్ వలన కలిగే అనర్థాలను వివరించి, ప్రత్యామ్నాయ పద్ధతులపై అవగాహన కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

# కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య

## -జయంతి మే 1. వర్ధంతి మే19.



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఈయనకు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఈయన్ని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో ఈయన సైకిలు కీ స్టాండు ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు.

హైదరాబాద్బాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు.

గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై, సుందరయ్య 1930లో తన 17వ యేట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించాడు. అతనిని నిజామాబాద్, బోర్స్టల్ స్కూలులో ఉంచారు. ఆ సమయంలో అతనికి కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 1930 దశకంలో దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్, సోలీ బాట్లివాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్య నిర్వాహక వర్గం సభ్యులుగా ఉండేవారు. సుందరయ్య కూడా వీరితో చేరి, క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యాడు.అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తరువాత దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించింది. ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబూద్రిపాద్, కృష్ణ పిళ్ళై వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీనుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారు. సుందరయ్య ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు శాఖను ప్రారంభించాడు. ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టు శాఖల ప్రారంభానికి కూడా స్ఫూర్తినిచ్చాడు. 1936 లో అఖిల భారత కిసాన్ సభ ప్రారంభించిన వారిలో సుందరయ్య ఒకడు. ఆ సభకు సంయుక్త కార్యదర్శిగా కూడా ఎన్నిక య్యాడు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటీషు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించి నపుడు, 1939 నుండి 1942 వరకు, నాలుగేళ్ళు అజ్ఞాతంలో గడిపాడు.

1943లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేశారు. బొంబాయి లో మొదటి పార్టీ కాంగ్రెస్ జరిగింది. తరువాత రెండవ పార్టీ కాంగ్రెస్ కలకత్తాలో జరిగింది. రెండుసార్లు కేంద్ర కమిటీ సభ్యునిగా సుందరయ్య ఎన్నికయ్యాడు. కలకత్తా సమావేశంలో పార్టీ సాయుధ పోరాటంను సమర్ధిస్తూ తీర్మానం చేసింది. దీనిని "కలకత్తా థీసిస్" అంటారు. అప్పటి సాధారణ కారదర్శి బి.టి.రణదివే ఈ తీర్మానాన్ని బలంగా సమర్ధించాడు. తత్ఫలితంగా కమ్యూనిస్టు కార్యకర్తలు ఆయుధాలను సమకూర్చుకోవడం ప్రారంభించారు. త్రిపుర, తెలంగాణ, తిరువాన్కురు ప్రాంతాలలో సాయుధ పోరాటాలు జరిగాయి. వీటిలో అత్యంత ప్రముఖమైనది తెలంగాణా సాయుధ పోరాటం

తెలంగాణా లో నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి ముఖ్యమైన నాయకులలో సుందరయ్య ఒకడు. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. 1952 లో ప్రత్యేక పార్టీ సమావేశంలో మళ్ళీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకొనబడ్డాడు. పార్టీ అత్యున్నత స్థాయి సంఘమైన "పొలిట్ బ్యూరో" సభ్యునిగా కూడా ఎన్నికయ్యాడు. విజయవాడలో జరిగిన మూడవ పార్టీ కాంగ్రెసులోను, పాలక్కాడ్‌లో జరిగిన నాలుగవ పార్టీ కాంగ్రెసులోను కూడా కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు.

తరువాత అమృత్‌సర్‌లో జరిగిన ఐదవ పార్టీ కాంగ్రెస్‌లో సెంట్రల్ ఎక్జిక్యూటివ్ కమిటీకి సభ్యునిగా ఎన్నికయ్యాడు. "తెలంగాణా ప్రజల పోరాటం - దాని పాఠాలు" అన్న నివేదికలో సుందరయ్య అప్పటి పరిస్థితులనూ, పార్టీ విధానాలనూ, పోరాట క్రమాన్నీ విశదంగా విశ్లేషించాడు. సుందరయ్య తయారు చేసిన ఈ నివేదికను భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 1972 డిసెంబరు నెలలో విడుదల చేసింది.

అక్టోబరు-నవంబరు 1964 లో జరిగిన 7వ పార్టీ కాంగ్రెస్‌లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ చీలిపోయింది. అందులో లెఫ్టిస్టులనబడేవారు భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పేరుతో క్రొత్త పార్టీగా ఏర్పడ్డారు. ఆ పార్టీకి సుందరయ్య సాధారణ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. ఈ సమావేశం జరిగిన కొద్ది కాలంలోనే భారత జాతీయ కాంగ్రెసుపాలనలో ఉన్న భారత దేశ ప్రభుత్వం అనేక "సి.పి.ఐ-ఎమ్" నాయకులను అరెస్టు చేసింది. సుందరయ్య కూడా అలా అరెస్టయిన వారిలో ఒకడు. మే 1966 వరకు నిర్బంధంలో ఉన్నాడు. 1975-1977 కాలంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రకటించినపుడు అరెస్టును తప్పించుకోవడానికోసం సుందరయ్య అజ్ఞాతంలోకి వెళ్ళాడు.

1976 వరకు సుందరయ్య సి.పి.ఐ-ఎమ్ పార్టీ సాధారణ కార్యదర్శిగా అవిచ్ఛిన్నంగా కొనసాగాడు. 1976 లో, ఎమర్జెన్సీ కొనసాగుతున్న సమయంలో, పార్టీలో పొడసూపుతున్న "రివిజనిస్టు" భావాలను వ్యతిరేకిస్తూ సుందరయ్య సాధారణ కార్యదర్శి పదవికి, పొలిట్ బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు.1952 లో సుందరయ్య మద్రాసు నియోజక వర్గం నుండి పార్లమెంటు రాజ్యసభకు ఎన్నికయ్యాడు. పార్లమెంటులో కమ్యూనిస్టు వర్గానికి నాయకుడయ్యాడు. తరువాత రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, 1967 వరకు శాసన సభా సభ్యునిగా కొనసాగాడు. మళ్ళీ కొంత కాలం విరామం తరువాత 1978 లో శాసన సభకు ఎన్నికై, 1983 వరకు శాసన సభ సభ్యునిగా ఉన్నాడు.

తను మరణించే సమయానికి సుందరయ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీ సాధారణ కార్యదర్శి మరియు కేంద్ర కమిటీ సభ్యుడు. అతని భార్య లీల సుందరయ్య కూడా సి.పి.ఐ.-ఎమ్ పార్టీలో ఒక ముఖ్య నాయకురాలు.

సుందరయ్య 1985, మే 19న మరణించారు.

ఆయన పార్లమెంటు సభ్యుడుగా ఉన్నంత కాలం మన దేశ పార్లమెంటులో సైకిల్ స్టాండు ఉండేది. పార్లమెంటు సమావేశాల కు ఆయన సైకిలు మీదే వెళ్ళేవాడు. ఆయనతో పాటే ఆ స్టాండుకు కాలం చెల్లింది. ఆయన నిరాడంబర జీవితానికి ఇంతకంటే ఉదాహరణ అక్కర్లేదు.

# ఇంటర్ ఫీజు చెల్లింపుకు ఈ నెల 20 వరకు తుది అవకాశం

## -జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు.

**నెల్లూరు ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్):** ఈ నెల 24వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఇప్పటి వరకు ఫీజు చెల్లించ లేకపోయిన విద్యార్థుల సౌకర్యం కోసం, (20-5-24) ఒక్క రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆన్ లైన్ లో తత్కాల్ పథకం క్రింద 3000 రూపాయల అపరాధ రుసుముతో కలిపి ఫీజు చెల్లించడానికి ఇంటర్ బోర్డు అవకాశం కల్పించిందని నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలియజేసారు. నెల్లూరు జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రినిపాళ్లు ఈ సమాచారాన్ని విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేసి-వారు నేడు ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



సూర్య

సోమవారం 20 మే 2024

# కోవూరు నియోజకవర్గం

# మహనీయుని స్మరించుకుందాం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:**–దక్షన భారత దేశ కమ్యునిస్టు నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున రావు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సుందరయ్య సమసమాజం కోసం సోషలిజం కోసం కృషి చేసారు. ప్రజలందరికీ భుక్తి కోసం, భూమి కోసం పోరాటాలు చేశారు. అనేక వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేశారు. ఆయన స్ఫూర్తితో యువత కూడా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు షేక్ మునీర్ అహ్మద్, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఖాదర్ భాషా, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆవాజ్ నాయకులు షేక్ జానీ భాష సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేశారు.

## లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### ఇద్దరు దుర్మరణం

### మరొకరు పరిస్థితి ఆందోళనకరం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:**–లారీని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు దుర్మరణం చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామరమడుగు సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు జాతీయ రహదారిపై టైరు పంచరై ఆగి ఉన్న లారీని బుచ్చిరెడ్డిపాలెం వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని నెల్లూరుకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అతి సార

## అదుపునకు చర్యలు.




**విడవలూరు మేజర్ న్యూస్.**మండలంలోని దంపూరు పంచాయతీ పరిధిలోని రామచంద్రపురంలో గత నాలుగు రోజులుగా ప్రబలిన అతిసార వ్యాధి నివారణకు ప్రజాప్రతినిధులు అధికారులు వైద్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గత నాలుగు రోజుల నుంచి ఇప్పటివరకు 16 మందికి అతిసార వ్యాధి సకగా వివిధ వైద్యశాలలో చికిత్స పొంది తిరిగి ఇంటికి చేరుకున్నారు. గ్రామంలో మరెవ్వరికీ ఈ వ్యాధి సోగకుండా ప్రజాప్రతినిధులు అధికారులు వైద్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు కేవలం తాగునీటి సమస్య వల్లే ఈ వ్యాధి సోకినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన అధికారులు తాగునీటి కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు స్థానిక సర్పంచి సురేంద్రరెడ్డి వైద్యులు అమర్నాథ్ రెడ్డి ఎప్పటికప్పుడు గ్రామంలో పర్యటించి బాధితులను గుర్తించడంతోపాటు అధికార వ్యాధి అదుపులకు చర్యలు చేపట్టారు.

# ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఎలాంటి సంబరాలకు అనుమతులు లేవు

## కావలి డీఎస్పీ వెంకటరమణ



**వరికుంటపాడు మేజర్ న్యూస్** ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఎలాంటి సంబరాలకు అనుమతులు లేవని కావలి డిఎస్పి వెంకటరమణ అన్నారు ఈ సందర్భంగా వరికుంటపాడు మండలం జడదేవి గ్రామంలో ఆయన గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కావలి డిఎస్పి వెంకటరమణ మాట్లాడుతూ వరికుంటపాడు మండలంలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని తెలిపారు. జూన్ 4వ తేదీన ఎవరు గెలిచినా ఆయా గ్రామాలలో సంబరాలకు,ర్యాలీలకు, డీజే లకు, టపాసులు పేల్చేందుకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు గ్రామాలలో ప్రతి ఒక్కరూ స్నేహభావం కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేల్పుల గిరిబాబు,వరికుంటపాడు ఎస్సై తిరుపతయ్య పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు.



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ద్విచక్ర వాహనాలను ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఆదివారం ఉదయం తెల్లవారుజామున నుండి పట్టణంలోని ఇందిరానగర్, ఎస్సీ కాలనీ, సినిమా హాలు వీధి పలు ప్రాంతాల్లో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, నలుగురు ఎస్ఐలు, 40 మంది సిబ్బందితో తెల్లవారుజామున ప్రతి ఇంటికి తిరిగారు సరైన ధ్రువపత్రాలు చూపనవి, అనుమానస్పదంగా ఉన్న వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

# ఆత్మకూరుకు ఆటోనగర్ హుళక్కేనా

### -రోడ్డుపైనే మరమ్మత్తులు సాగాల్సిందేనా

### -జనాలకు పాట్లు యధావిధేనా



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులో ఆటోకార్మికులు 18సంవత్సరాలుగా అరిచిగీపెడుతున్నా ఆటోనగర్ కల కలగానే మిగలడం, శంఖుస్థాపన చేసినా అతీగతీ లేకపోవడంతో ఆత్మకూరు పట్టణంలో వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉండగా జనాలకు అసౌకర్యం కూడా అదేతరహాలో ఉంది. రోడ్డుకిరువైపులా వాహనాలను నిలిపి మరమ్మత్తులు చేసుకుంటుండగా ఆమార్గాన వెళ్లే ప్రజలు మాత్రం తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఎన్నిదపాలు ఈవిషయమై మేజర్న్యూస్ అధికారుల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందన కరువైంది. ఇక ఆటోనగర్ హుళక్కేనా, రోడ్డుపైనే వాహనా మరమ్మత్తులు సాగాల్సిందేనా, గతంలో చేసిన పోరాటాలు వృధాయేనా, భూమిపూజచేసినా ఫలితం శూన్యమేనా, ప్రజల అగచాట్లు కొనసాగాల్సిందేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆత్మకూరు నడిబొడ్డున బిఎస్ఆర్ సెంటరు నుండి మండలపరిషత్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్, ఎంఇవో, ఎక్సైజ్, వెలుగు, ఎన్ఆర్ఇజిఎస్, తదితర కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజి, హైస్కూలు, బాలికోన్నత పాఠశాల, వివిధ ప్రవేటు విద్యాసంస్థలకు వెళ్ళే రహదారికి ఇరువైపులా ఆటోవర్క్షాపులను కార్మికులు ఏర్పాటు చేసుకొని తమ బ్రతుకుదెరువు అనాదిగా సాగిస్తున్నారు. ఈమార్గంలో వాహనాలను నిత్యం రోడ్డుపై అడ్డంగా పెట్టి మరమ్మత్తులు చేస్తుంటారు. అదీగాక వెల్డింగ్ పనులు కూడా చేస్తుంటారు. ఈపరిస్థితి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు , క్రిస్టియన్పేట, మేదరవీధి తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతుండేవారు. వెల్డింగ్ పనుల వలన కళ్ళకు ఇబ్బందికలుగుతందని కూడా ఆందోళన చెందుతుండేవారు. 15సంవత్సరాల క్రితం స్థానిక నాయకుడు, ఆటోకార్మికసంఘ గౌరవాధ్యక్షుడు,నేటి మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి కార్మికులతో కలిసి ఆటోనగర్ సాధనకై పోరాటాలు సాగించారు. ఆటోనగర్కు ప్రత్యేకంగా స్థలం శివార్లలో కేటాయించాలని అనేకదపాలు రాస్తారోకోలు, ధర్నాలు, తదితర ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది తహశిల్దార్లు హామీలిచ్చినా అమలుకు నోచుకోనందున సూరా ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు కూడా చేపట్టగా అధికారులు హామీలిచ్చి విరమింపజేశారు. కాగా 2016–17లొ ఆర్థికశాఖ మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఏపిఐఐసి చైర్మెన్ పి.కృష్ణయ్య తదితరులు నెల్లూరు–ముంబాయి రహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నరసాపురం సమీపంలో ఆటోనగర్ ఏర్పాటుకు స్థల పరిశీలన గావించారు. రెండుదపాలు అధికారులు, ఆటో కార్మికులతో ఈస్థలాన్ని పరిశీలించి ఇక్కడే ఆటోనగర్ కేటాయించేలా నిర్ధారించారు. ఈప్రతిపాదన గురించి మళ్ళీ పట్టించుకోనందున మరుగునడింది. 2017లోనే ఈనియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొల్లినేని కృష్ణయ్యనాయుడు దృష్టికి ఆటోనగర్ విషయం తీసుకెళ్ళారు. దాంతో అధికారులతో ప్రతిపాదిత స్థలంలో ఆటోనగర్ ఏర్పాటుకు భూమిపూజ కూడా నిర్వహించారు. ఆటోనగర్ వచ్చేసిందోచ్ అంటూ హడావిడి చేశారు. కానీ అనంతరం ఆటోనగర్ అంశమే అందరూ మరిచారు. కానీ ఆత్మకూరు పట్టణంలో బిఎస్ఆర్సెంటరు నుండి తిప్పమీదకు వెళ్లే ప్రాధాన్యతకలిగిన రహదారి అంచునే ఆటోదుకాణాలు, రోడ్డుమీదనే వాహనాలు, మరమ్మత్తులుతో అన్నివర్గాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆటోనగర్ ఏర్పాటైతేనే కార్మికులకు

# నిధులు రాకున్నా.... అభివృద్దే ధ్యేయంగా

# ఆత్మకూరు నియోజకవర్గం





## -మహిళ సర్పంచ్ పాలన భేష్

## -ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఆగని పనులు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ నిధులను సంక్షేమ పథకాలకు దారిమల్లించి అభివృద్ధి పనుల పురోగతికి విఘాతం కలిగించిన గ్రామ అభివృద్ధి ధ్యేయంగా మహిళా సర్పంచ్ ముందుకు సాగారు. పంచాయితీలో ప్రతి అభివృద్ధి పనికి కొంత సొంత నిధులు వెచ్చించి అందరి మన్నలను చూరగొన్నారు.

అనంతసాగరం మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య పంచాయితీ పాలన విషయంలో తనదైన ముద్రను వేసుకున్నారు. పంచాయితీకి రావలసిన నిధులు కోసం ఎదురు చూడక ఆర్థిక భారం అని వెనుకాడక అభివృద్ధి పనులకే శ్రీకారం చుట్టారు. 14వ ఫైనాన్స్ క్రింద పంచాయతీకి మంజూరైన 14 లక్షల రూపాయలు ప్రభుత్వం వెనుకకు తీసుకొని ఖాతాలోని మొత్తాన్ని సున్నా చేశారు. ఇక 15వ ఫైనాన్స్ క్రింద 15 లక్షల రూపాయలు రావాల్సి ఉండగా కేవలం 7 లక్షల రూపాయలు మాత్రమే నిధులు మంజూరు అయ్యాయి. అందులోనూ చేసిన పనులకు సంబంధించి బిల్లులు ఇంకా రాని పరిస్థితి నెలకొని ఉంది.

**ఆర్థిక భారం ఉన్న ఆగని పనులు**

1.25 లక్షల రూపాయలతో గ్రామ ముఖ ద్వారం రహదారి వద్ద రచ్చబండ ఏర్పాటు చేశారు. దీనితో దశాబ్ద కాలంగా బస్సుల కోసం వేచి చూసే గ్రామస్తులకు సరైన ప్లాట్ ఫామ్ లేక ఉన్న అవస్థలు తీరాయి. గ్రామ సభలో తీర్మానం చేసి గ్రామంలోని బీసీ కాలనీ వద్ద ఆరు లక్షల రూపాయలతో ఆర్వో ప్లాంటును నిర్మించారు. నేడు ఆ ప్లాంటు గ్రామస్తులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించే కల్పతరువుగా ఉంది. గ్రామంలో పలుచోట్ల నాలుగు బోర్లను నిర్మించారు. వాటి ఏర్పాటు, మరమ్మత్తుల కోసం ఇప్పటివరకు 2.15 లక్షల రూపాయలు ఖర్చు చేసిన బిల్లులు రాని పరిస్థితి. దళితుల కర్మకాండలకు ఇతర క్రతువులను జరుపుకునేందుకు షెడ్ను ఏర్పాటు చేసి ఏళ్ల తరబడి ఉన్న సమస్యను తీర్చారు. గ్రామంలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నారు.పర్యావరణాన్ని పచ్చదనం చేసేందుకు వందలాదిగా మొక్కలను ప్రత్యేక శ్రద్ధతో నాటించారు సర్పంచ్ కత్తి లావణ్య.బిల్లులు సక్రమంగా మంజూరు కాకున్నా నిధులు అరకొరగా వస్తున్న వాటికోసం ఎదురు చూడకుండా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న, కొందరు విమర్శలు చేస్తున్న, తప్పుడు ఫిర్యాదులు, కుటుంబీకులపై తప్పుడు కేసులు పెడుతున్న, మొక్కవోని దీక్షతో తన భర్త సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయిన కత్తి పెంచలయ్య సహకారంతో పంచాయితీ అభివృద్ధి ధ్యేయంగా నిబద్ధతతో సాగిపోతున్నారు. గ్రామ సమస్యలపై తరచు గ్రామసభలు నిర్వహిస్తూ వాటి పరిష్కరణకు తన వంతు కృషి చేస్తున్న దళిత సర్పంచ్ కత్తి లావణ్య పాలనపై సర్వత్ర శభాష్ అంటున్నారు.

## మర్రిపాడులో సుందరయ్య వర్ధంతి వేడుకలు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మర్రిపాడులో సిపిఎం భవనంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మరియు ఐద్వా సిఐటి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మూలి వెంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, షేక్ ఇమామ్ ఖాసిం, సిపిఎం సీనియర్ నాయకులు సూర్యనారాయణ, ఖాజా రసూల్, ఖాజావలి, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల మర్రిపాడు శాఖ సభ్యులు సయ్యద్ ఖాసింబి, షేక్ మున్ని, సిపిఎం కార్యకర్తలుఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశలపల్లకిలో ఆత్మకూరు సుందరీకరణ


### -కాగితాలకే పరిమితమైన ప్రతిపాదన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో సుందరీకరణ ఆశలపల్లకిలో కొట్టుమిట్టాడుతోంది. సుందరీకరణ పేరుతో మంత్రి మేకపాటి గౌతంరెడ్డి కలలు గన్న ఊహాచిత్రాల ప్రతిపాదనలు ఆయన మృతితో కాగితాలకే పరిమితయ్యాయి. ఈ ప్రతిపాదనలకు నిధులు మంజూరై అమలుకు నోచుకుంటాయా లేదా అనేది ప్రశ్నార్థకమైంది. ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్యశాఖల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి హయాంలో ఇప్పటివరకు మున్సిపాలిటీలో పెద్దగా అబివృద్ధి జరగకపోగా రెండేళ్ళక్రితమే అనేక ప్రణాళికలు రూపొందించారని, త్వరలో కార్యరూపం దాల్చుతాయని చెబుతున్న తరుణంలో ఆయన గుండెపోటుకు గురై హఠాన్మరణం పొందారు. గత ప్రభుత్వ హయాంలో ఆత్మకూరు శివార్లలోని బట్టేపాడు మార్గంలోని వాటర్‌ప్లాంటు సమీపంలో ఖాళీస్థలంలో పార్కు నిర్మించే కోటి రూపాయలు మంజూరు చేయడంతోపాటు పనులు కూడా ప్రారంభించి చుట్టూరా కొంత ప్రహరీగోడ నిర్మించి అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు. ఇక ఆపార్కు పనులకు అతీగతీ లేదని భావిస్తున్న తరుణంలో గత మేనెలలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య,జౌళి,నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అధికారులతో చర్చించారు. ఆత్మకూరులోని రవితేజ కళ్యాణమండపం వద్దనుండి సత్రంసెంటరు, పంటవీధిలమీదుగా బట్టేపాడు రోడ్డుమీదుగా ఆత్మకూరు ఎల్‌ఆర్‌పల్లిలో కలిసేలా ఔటర్‌రింగ్ రోడ్డు, వాటర్‌ప్లాంటు వద్ద పార్కు నిర్మాణం, చెరువు వద్ద మినీట్యాంక్‌బండ్‌ల నిర్మాణాలకు మంత్రి ప్రతిపాదించడం, ఆయన నేరుగా ఈ ప్రాంతాలను పరిశీలించడం, తదుపరి పలువురు రాష్ట్ర, జిల్లా అధికారులు పరిశీలించి ప్రతిపాదనలను సిద్ధంచేసేందుకు పూనుకోవడం తెల్సిందే. ఈ పనులకు సంబంధించి అధికారులు ఊహాచిత్రాలను రూపొందించారు. వాటిని మంత్రి గౌతంరెడ్డి పరిశీలించారు. పార్కు, ట్యాంక్‌బండ్, ఔటర్‌రింగ్‌రోడ్డు, ఆత్మకూరు సుందరీకరణ కార్యక్రమాలు ఆరునెలల్లోగా పూర్తిచేయాల్సి ఉందని, ఆత్మకూరులో ఈ కార్యక్రమాల నిర్మాణాలకు 5కోట్లు రూపాయలు, నియోజకవర్గానికి 10కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని గౌతంరెడ్డి పేర్కొన్నారు. పార్కు, ట్యాంక్‌బండ్‌ల వద్ద అన్నీ సౌకర్యాలతో, నీడనిచ్చే,.పండ్లనిచ్చే మొక్కలు నాటి పెంచాలని, ఆకర్షణీయంగా రూపొందించాలని, వాకింగ్‌ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఊహాచిత్రాలను ఆయన పరిశీలించి స్వల్ప మార్పులకోసం సూచనలుకూడా చేశారు. ఆరునెలల్లోనే పనులు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించినా నిధులు మంజూరు కాలేదు.అయితే మంత్రి గౌతంరెడ్డి హఠాన్మరణంతో ఈప్రతిపాదనలు ఇక కార్యరూపం దాల్చుతాయా అనే సందేహం పలువురిలో నెలకొంది. నిధుల మంజూరుకు ఎవరు చర్యలు తీసుకుంటారు, ఆయన స్థానంలో వారసులుగా వచ్చి ఎమ్మెల్యేగా ఉప ఎన్నికల్లో అఖంఢవిజయం










సాధించిన ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి దివంగత గౌతంరెడ్డి ఆశయసాధనలో భాగంగా ఆత్మకూరు సుందరీకరణ కార్యక్రమంకు నిధులు సాధించి అమలుచేయించాలన్న ఆకాంక్షతో ఉన్నారని, ముఖ్యమంత్రి గతనెలలో సంగం పర్యటనసందర్భంగా నిధులు మంజూరవుతాయని అందరూ భావించగా అలా జరగలేదు. మరి విక్రమ్‌రెడ్డి ఏవిధంగా ముఖ్యమంత్రి దృష్టికి ఈవిషయం తీసుకెళ్ళి నిధులు సాధిస్తారో, గౌతంరెడ్డి ఆశయాలు ఎప్పటికి నెరవేరుతాయో అని సర్వత్రా ఆశతో ఎదురు చూస్తుండగా అలాంటివేమీ లేకపోగా ఇటీవల ఎన్నికలు కూడా జరిగాయి. మరి ఎవరు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారో, ఎప్పటికి ఆత్మకూరు ప్రజల ఆకాంక్షలు తీరుతాయో చూడాల్సి ఉంది.

## వైభవంగా వెంకయ్య స్వామి ఆరాధన



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని పీక గ్రామంలో శనివారం రాత్రి వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సంవత్సరానికి ఒకసారి చేసేటటువంటి ఈ ఆరాధనను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో చేశారు. ఈ ఉత్సవాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాలైన భీమవరం పొంగూరు డిసిపల్లి నందవరం మర్రిపాడు కేతిగుంట తదితర ప్రాంతాల నుంచి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా అచ్చమాంబ పొంగళ్ళు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు ఘనంగా పొంగళ్ళు పొంగించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసాలు ఉండి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నెలకున్న ఈ ఆలయం వద్దకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

# ఉదయగిరి నియోజకవర్గం

## ఉదయగిరి కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తాం

### నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు



**వరికుంటపాడు మేజర్ న్యూస్** ఉదయగిరి కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయటం తధ్యమని నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు అన్నారు ఈ సందర్భంగా సంధి రెడ్డి రామారావు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా విదేశాలకు వెళ్లి శ్రీమంతుడిగా అభివృద్ధి చెంది పుట్టినటువంటి పుణ్యభూమికి సేవ చేయాలని దృక్పథంతో రెండున్నర సంవత్సరం క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నియోజకవర్గం లోని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు ట్రస్టు ద్వారా వైద్యం అందిస్తూ ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందించడం,యువతీ యువకులకు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు,పెళ్లి కానుకలు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడం, తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకున్నారు. జూన్ నాలుగో తారీఖున ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ భారీ మెజార్టీతో గెలుపొందుతున్నారని ఉదయగిరి కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తామని తెలిపారు.

## ఉదయగిరిలో దారుణం

### కాలువలో పురిటి బిడ్డ మృతదేహం



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి ఆనకట్ట చెరువులో పడేసిన పురిట బిడ్డ మృతదేహంఆదివారం వెలుగు చూసింది వివరాల మేరకు ఆసుపత్రిలో డెలివరికాగా మృతి చెందగా ఇక్కడ మూట కట్టి పడేసి వెళ్ళి ఉండవచ్చని స్థానికుల అభిప్రాయం.స్థానికులు, పోలీసులులకు సమాచారం ఇవ్వడం తో సీఐ గిరిబాబు వచ్చి పరిశీలనచేసి పసికందును పుడ్చకుండా చెరువు లో పాడవేసారో వారి పై చర్యలు తుసుకుంటామన్నారు.

## అందుబాటులో పచ్చిరొట్ట విత్తనలు

**వరికుంటపాడు మేజర్ న్యూస్** పంట పొలాలకు ఎంతో మేలు చేసి నేలను సారవంతం చేసే పచ్చిరొట్ట విత్తనాలను మండలంలోని భరోసా కేంద్రాలలో 50 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వి. రవి కుమార్ మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం వలన భూమిలోని సహజ సిద్ధమైన పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు అంతరించటంతో పాటు పంట పొలాలు నిస్సారమవుతున్నటువంటి తరుణంలో పచ్చి రొట్ట ఎరువులను వాడినట్లయితే భూమిలో సేంద్రియ కర్బన శాతం పెంచడంతోపాటు స్థూల సూక్ష్మ పోషకాలను మొక్కలకు అందుబాటులో ఉంచుటకు తోడ్పడుతాయని తెలిపారు. సమస్యాత్మకమైన చౌడు భూములలో పచ్చి రొట్ట ఎరువులు సాగు రైతులకు ఎంతో మేలు చేస్తాయి అని తెలిపారు మండలం లోని రైతు భరోసా కేంద్రాలలో 50% సబ్సిడీ ధర పోను రైతులు 10 కేజీల జీలుగలు 440రూపాయలు, 10 కేజీల జనుములు కొరకు 440 రూపాయలు, 8 కేజీల పిల్లి పెసర కొరకు 536 రూపాయలు రైతు భరోసా కేంద్రాలలోని వ్యవసాయ సహాయకుని ద్వారా నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# మహిళా సర్పంచ్ గా గ్రామాభివృద్ధి ధ్యేయం









## -సర్పంచ్ రోడ్డ వెంగమ్మ

**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ మహిళా సర్పంచ్ గా అభివృద్ధి చేయంగా పనిచేస్తున్నారు గ్రామం అభివృద్ధి చెందితేనే పంచాయతీ ఆరోగ్యవంతంగా ఉంటుందని భావంతో నిరంతరం కృషి చేస్తున్నారు తన భర్త కొండయ్య తో కలిసి గ్రామస్తుల సహకారంతో పంచాయితీ పరిధిలోని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో ప్రజలతో మమేకమై వారిలో ఒకరిగా ఉంటూ అవసరమైన కార్యక్రమాలను చేపడుతూ అభివృద్ధి అంటూ తపన పడుతూ ఉంటుంది కానీ పంచాయతీకి వచ్చే అరకొర నిధులతో ప్రతిపక్షాల సద్వినియోగం చేస్తూ ప్రజల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తుంది

**సర్పంచిగా ఎన్నిక**

ఊటుకూరు గ్రామం సర్పంచ్ గా 2021 ఫిబ్రవరి నెలలో ప్రమాణ స్వీకారం జరిగింది నాటినుండి ఆ గ్రామ పరిధిలో ఉన్న తక్కెళ్ళపాడు ఊటుకూరు ఇందిరానగర్ కాలనీ జూగుంటపాలెం గ్రామాలలో అవసరమైన కార్యక్రమాలను చేపట్టి ఆ గ్రామ వాసులకు ఇబ్బంది లేకుండా చేశారు తక్కెళ్ళపాడు లో సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లలో ఏర్పాటు చేశారు అదేవిధంగా ఇందిరానగర్ కాలనీలో ఆరు లక్షల సిసి రోడ్లు 3 లక్షల రూపాయల వ్యయంతో పైపులైను ఏర్పాటు చేసి ఆ కాలనీ వాసులకు నీటి సమస్య లేకుండా చేస్తూ రహదారి సౌకర్యం కల్పించారు అలాగే సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చుతో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేశారు వర్షాకాలం వచ్చినట్లయితే మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని ఉద్దేశంతో ఈ డ్రైనేజీ వ్యవస్థకు పూనుకున్నారు అదేవిధంగా ఊటుకూరులో సుమారు 8 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు

జువ్వకుంటపాలెం గ్రామంలో సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేశారు అదేవిధంగా ఎస్టీ కాలనీలో సుమారు 12 లక్షల రూపాయలు వేయడంతో బోరు మోటారు విద్యుత్తు లైను తదితరాలుగా ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా చేశారు తక్కెళ్ళపాడు గ్రామంలో విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చేశారు

సర్పంచ్ గా ఇవే కాకుండా ఆయా గ్రామాలలో ఏర్పడే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామస్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తున్నారు అప్పుడప్పుడు మరమ్మత్తుల గురయ్యే మోటర్లు వాటి మరమ్మత్తులు చేసుకుంటూ అలాగే వెలగని వీధి దీపాలను సరిచేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు పంచాయతీ అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రానున్న రెండు సంవత్సరాల కాలం కూడా చేస్తామని తెలిపారు

# అందరికి ఆదర్శ పాయుడు సుందరయ్య.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** కుల నిర్మూలన వ్యవస్థను రూపుమాపి ఆనాటి త్రాగునీటి ప్రవేశం లేని వారికి దాహార్తిని తీర్చిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాష పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను మండల కార్యదర్శి ఫర్దిన్ భాష అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు రామిరెడ్డి దస్తగిరి అహ్మద్ వైద్యులు డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల మీద ప్రేమను కోల్పోకుండా సంతానం లేకుండా రెడ్డి కులం ప్రజలకు అడ్డుంటుందని సుందరయ్య అని పిలిపించుకుంటు ప్రజలకు సేవలందించేందుకు సిద్ధపడిన వ్యక్తి అని అంతేకాకుండా తన తమ్ముడైన రామచంద్రారెడ్డి నీ ప్రజలకు వైద్యం అందించేందుకు డాక్టర్ ను చేయించి నెల్లూరులోని రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలను నిర్మించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఓ విప్లవీరుడుగా ఐదు సంవత్సరాల తెలంగాణ సాయుధ పోరాటంలో విజయాన్ని జయించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహానీయుడని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తి వర్ధంతిని ప్రతి ఒక్కరు జరుపుకోవాలని ఆయన ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ యుటిఎఫ్ నాయకులు రంతుజాన్ని మున్న అంగన్వాడి నాయకురాలు ప్రమీల ఆటో యూనియన్ కర్షక పలు ప్రజా సంఘ నాయకులు మండల కమిటీ సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



## -జలదంకి ఎస్ఐ పి. ఆదిలక్ష్మి

**జలదంకి, మేజర్ న్యూస్ :**-జలదంకి మండలంలో శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జలదంకి ఎస్ఐ పి. ఆదిలక్ష్మి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఎస్ఐ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లర్లకు, గొడవల జోలికెళ్లవద్దని, వివాదాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని, సత్ప్రవర్తనతో మెలగకపోతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేసుల్లో ఇరుక్కుపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఆ ప్రభావం కుటుంబ సభ్యులపై కూడా పడుతుంది. తద్వారా జీవితాలు పాడవుతాయని సూచించారు. సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని పరిష్కరించుకోండి అని అన్నారు. గ్రామాల్లో తగాదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి సామరస్యంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో స్నేహపూర్వకంగా ప్రశాంత జీవనాన్ని గడపండి అని తెలిపారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. అల్లరు, ఘర్షణకు పాల్పడవద్దని, సోదర భావంతో శాంతియుతంగా ఉండాలని ఎన్నికలు తుది ఫలితాలు వచ్చేవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి నడుచుకోవాలని కోరారు.

# కావలి నియోజకవర్గం

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్.



కావలి మేజర్ న్యూస్:కావలి పట్టణంలో ఇటీవల మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అల్లర్ల కారణంగా ఈసీ ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు కావలి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ తెలిపారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎక్కడ కూడా ఒకటో పట్టణ పరిధిలో అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఇస్లాం ప్లాట్ లో ఉన్న ఆరు వీధుల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సెర్చ్ లో కొన్ని అనుమానిత బైకులు సరైన పత్రాలు లేకుండా ఉండడం గమనించి వాటిని స్వాధీన పరుచుకున్నారు. అలాగే కొన్ని మారణాయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొంతమంది అనుమానితుల మీద 107 కేసును ఎమ్మార్వో దగ్గర దగ్గర హాజరు పరచడం జరిగిందని, ఎవరైనా సరే ఏ పార్టీ వారైనా సరే విజయోత్సవ సభలు జరపకూడదని పై అధికారుల ఆదేశాల మేరకు తెలుపుతున్నట్లు తెలిపారు. అలాగే మాకు పంపించిన సిబ్బందితోపాటు ఈ కార్డు సెర్చ్ నిర్వహించడం జరిగిందనిఅని ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ తెలిపారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళులు.



బోగోలు మేజర్ న్యూస్:– కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతహోపేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అనిబోగోలు సిపిఎం పార్టీ కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా బోగోలు మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా కమిటీ సభ్యులు రెహానా బేగం, సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిపిఎం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసిన పోరాట వీరుడిని, ఆయనను ఆదర్శంగా తీసుకొని మనమందరం ముందుకు వెళ్లాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎస్ కే బాదుల్లా, విశ్వనాధరావుపేట శాఖ సభ్యులు రామయ్య ,కడనూతల శాఖ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు, కామ్రేడ్స్ చిన్న కొండయ్య, కొప్పోలు ఎల్లయ్య ,దమ్ము భాస్కర్ ,రహమతుల్లా ,దమ్ము శంకరయ్య , డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి టిడిపి విజయంలో కమ్మవారి కృషి అభినందనీయం కావ్య.

కావలి మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రికల ఎన్నికల్లో భాగంగా కావలి నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కమ్మవారు టిడిపి విజయం వెనుక వారి కష్టము కృషి ఉందని కావలి నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో కమ్మ సోదరులు ఆదివారం కావ్య కృష్ణారెడ్డిని స్థానిక ముసునూరులో వారి నివాసంలో కలిశారు. అనంతరం వారు కావ్య కృష్ణారెడ్డిని శాలువా, బొకేలతో ఆయన సత్కరించి సత్కరించారు అనంతరం కమ్మవారి సేవ సమితి నాయకులు మాట్లాడుతూ, కావ్య కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని తెలిపారు. కావలిలోనే అరాచక పాలన పోయి ప్రశాంత వాతావరణంలోకి కావలి రాబోతుందని వారు తెలిపారు. కావలిలో రౌడీజాన్ని అణిచివేసి కావలి ప్రశాంతంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం జెండా తమదిగా భావించి నిద్రాహారాలు మాని కావలి తెలుగుదేశం పార్టీకి పట్టంకట్టి చంద్రబాబుని చంద్రబాబుకు కావలి గెలుపుని కానుక ఇవ్వబోతున్న కమ్మ సోదర, సోదరీమణులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాజకీయ అధికార పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ, కల్మషం లేకుండా నిజాయితీగా ఐక్యతతో మనం కష్టపడి పనిచేసి కావలిలో కావ్య కృష్ణారెడ్డిని గెలిపిస్తున్నామని, చిన్నచిన్న విషయాలు పక్కన పెట్టి కావ్య విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కమ్మ సోదరులు పాల్గొన్నారు.




## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు పంపిణీ.

కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో ఆదివారం ఉదయం 9 గంటలకు రవి నర్సింగ్ హోమ్ నందు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి పట్టణం పరిధిలో వివిధ యాజమాన్యాల లోని 11 ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ డాక్టర్ ఎస్. మనోహర్ బాబు డాక్టర్ పి.వి. శివప్రసాద్ చేతుల మీదుగా నగదు ప్రతిభ పురస్కారాలు పంపిణీ చేశారు అదేవిధంగా 11 పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించి కావలి జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ ని కావలి పట్టణ జన విజ్ఞానక వేదిక వారు శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాల్గొన్న వారు మాట్లాడుతూ, కావలి జనవిజ్ఞానిక వేదిక పట్టణ శాఖ విద్యార్థులను ప్రోత్సహించుటకు ఇటువంటి బహుమతి ప్రధానం చేయడం మంచి శుభ పరిణామాలు వారు తెలిపారు. కావలి పట్టణంలో జన విజ్ఞాన వేదిక కొనసాగిస్తూ గద్ద సంచుల, పంపిణీ కార్యక్రమం మరియు పట్టణ మరియు జిల్లాస్థాయి చెకుముకి, టాలెంట్ టెస్ట్ లు ఉచిత మజ్జిగ, పంపిణీ మొదలు అయిన కార్యక్రమాల్లో డాక్టర్లను భాగస్వామ్యం చేయడం సమాజం పట్ల మా బాధ్యతను పెంచినట్లుగా భావిస్తున్నామని వారు తెలిపారు. అదే విధంగా భవిష్యత్తులో జనవిజ్ఞాన వేదిక కొనసాగించు కార్యక్రమాల్లో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు భరోసానిచ్చారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ, డాక్టర్లు తమ అమూల్యమైన మరియు విలువైన సమయాన్ని వెచ్చించి మా కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా కరమైన విషయమని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఇంకా మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి. సుబ్బరామ శర్మ, జిల్లా కార్యదర్శి జి కళ్యాణి ,కల్లయ్య శారద, ఖాదర్బాషా, ప్రసాద్, వెంకటరమణయ్య, జమీర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## తిప్ప గ్రామంలో కాటన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు.

బోగోలు మేజర్ న్యూస్:–బోగోలు మండలం తిప్ప గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున కావలి రూరల్ సీఐ నాగభూషణం వారి సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాన్ని జల్లెడ పట్టారు. గ్రామంలోనీ ప్రతి గృహాన్ని తనిఖీ చేసి అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామంలో ఉన్నారా అనే కోణంలో తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని ఏడు ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు.ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న తరుణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కాటన్ సర్చ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ సిఐ బి.నాగభూషణం,అల్లూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డి, దగదర్తి ఎస్సై మరిడి నాయుడు, బిట్రగుంట, దగదర్తి, అల్లూరు పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.




## కావమ్మ గుడి వద్ద అన్నదానం

### - పాల్గొన్న నారాయణ విద్యాసంస్థల జిఎం విజయభాస్కర్ రెడ్డి

నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్) నగరంలోని స్థానిక చేపల మార్కెట్ సమీపంలోని బెస్త వీధి లో ఉన్న శ్రీ కావమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కావమ్మ మారయ్య గుడి వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.గుడి నిర్వాహకులు ప్రతి ఏటా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వాహకులు పి పరంధామయ్య, పి వేణు, వి అనూష, పి పురుషోత్తం, పి కళాధర్, పివి రమణయ్య, విజయలక్ష్మి స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్వేపల్లి నియోజకవర్గం

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు..!



**నెల్లూరు (మేజర్ న్యూస్)** స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ప్రముఖులు గా పేరుందిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు వర్గాల అభ్యున్నతికి పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నేతలు చంద్ర రాజగోపాల్, మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు, గోపాల్, దయాకర్, వరప్రసాద్ మరియు సిపిఎం జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిబాబా అద్దాల మందిరం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.



**నెల్లూరు కల్చరల్ (మేజర్ న్యూస్):** బాలాజీనగర్ చివర పద్మావతినగర్ లో ఉన్న శ్రీసాయిదర్బార్ అద్దాల మందిరములో శ్రీసాయినాధుని పరిపూర్ణ అనుగ్రహముతో ఆదివారం నాడు శ్రీసాయిమాత నిత్య అన్నప్రసాదాలయము ద్వారకామాయిలో శ్రీసాయిదర్బార్ యువ సేవాదళ్ సభ్యుడు కనుమూరు సాయినాధ్ రెడ్డి జ్ఞాపకార్ధంరక్తదాన శిబిరము జరిగింది.ఈ శిబిరంలో సాయిబాబా భక్తులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.
నోవా బ్లడ్ బ్యాంక్ బృందం వారు ఈ శిబిరానికి సహకారాన్ని అందించారు.77 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.రక్తదానం చేసిన దాతలకు శ్రీసాయినాధుని దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మందిర చైర్మన్ మధుసాయి సాయిబాబాకు ప్రార్ధన చేశారు.ఈ శిబిరంలో శ్రీసాయిదర్బార్ యువ సేవాదళ్ సభ్యులు,శ్రీసాయిదర్బార్ సలహాదారులు పాబోలు రామసుబ్బయ్య పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం





## - ఎస్పీ కె. ఆరీఫ్ హాఫీజ్

**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)** జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపనున్నట్లు జిల్లా ఎస్పీ హరిఫ్ హాఫీజ్ తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఆదివారం నెల్లూరు నగరం తో పాటు జిల్లాలోని నవాబ్ పేట, కావలి 1 టౌన్, కావలి 2 టౌన్, కావలి రూరల్, ఉదయగిరి, వింజమూరు పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించారు.సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ చేస్తున్నామన్నారు.ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్ధాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు. సరైన పత్రాలు లేని 64 బైకులు , 2 ఆటోలు, 89 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇద్దరు పాత నేరస్థులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు, ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాలలోని ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా శోధించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు , సీఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ దినోత్సవం






**నెల్లూరు (మేజర్ న్యూస్)** ప్రతి సంవత్సరం మే నెల మూడవ ఆదివారం ఎయిడ్స్ తో చనిపోయిన వారి ఆత్మకు శాంతిగా చనిపోయిన కుటుంబాలకు సంఘీభావంగా కుటుం సభ్యుల భాదను తగ్గిద్దాం అనే నినాదంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ఆదివారం క్యాండిల్ లైట్ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక బీఈడీ కళాశాల నుంచి డిఎంఎచ్ హెచ్ ఓ కార్యాలయం వరకు ఈ క్యాండిల్ ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టీబీ అఫీసర్ షేక్ ఖాదర్ వలీ, డిఎన్ ఎం వో డాక్టర్ సురేంద్ర, డెమో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి త్యాగశీలి... ఆదర్శవంతుడు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసి, తన యావదాస్తిని పేద ప్రజలకు పంచి, నిస్వార్థ రాజకీయానికి నిలువుటద్దంగా నిలిచిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శనీయం అని సిపిఎం పార్టీ నేతలు అన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలో ఆదివారం పుచ్చలపల్లి 39వ వర్ధంతిని ఘన నివాళులతో జరిపారు. ఈ వ్యక్తిగత స్వార్థపూరిత రాజకీయాలకు చరమగీతం పాడిన మహెూన్నత మంచి మనిషి సుందరయ్య అని నేతలు కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మంగళ పుల్లయ్య, మండల కమిటీ సభ్యులు గాడి సుధాకర్, మండల కన్వీనర్ అంబర్ భాష, కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, సత్తార్, జకరయ్య, ఫక్రుస, కాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై నరసింహుడు భక్తులకు దర్శనం.

**నెల్లూరు కల్చరల్ (మేజర్ న్యూస్):** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం నాడు ఉదయం చప్పర ఉత్సవం గిరి ప్రదక్షిణ కార్యక్రమం , కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య వైభవంగా జరిగాయి .ఉభయ కర్తలుగా కొత్తపాళెం వాస్తవ్యులు బసిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి , సురేష్ రెడ్డి వ్యవహరించగా , అనంతరం స్వామి వారు భక్తులకు సింహ వాహనం పై దర్శనం ఇచ్చారు. పై పూజ కార్యక్రమాలు లో



కార్యనిర్వహణాధికారి వి గిరికృష్ణ ,అర్చక సిబ్బంది ,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా దేవస్థానం గోశాల లోని గోవుల సంరక్షణ కొరకు సద్గురు యోగా అసోసియేషన్ చేత దాతల సహకారం తో 8 గరుకు స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఏ కవిత సుళురుపేట వారిచే నృత్య ప్రదర్శన వేగూరు లక్ష్మి శ్రేష్ఠ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను అలరించాయి. వారాంతం కూడా కావడం తో భక్తులు ఆదిక సంఖ్య లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# నెల్లూరు రూరల్ విజేత ఎవరో...?







**- హెూరాహెూరీగా పోరాడిన కోటంరెడ్డి, ఆదాల**

**- గెలుపు పై ఎవరి ధీమా వారిదే**

**-పెద్ద స్థాయిలో బెట్టింగులు పెడుతున్న ఇరువైపులా అనుచరులు**

**నెల్లూరు (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గెలుపు పై ఉత్కంఠ నెలకొంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆదాల ప్రభాకర్ రెడ్డి పోటీ చేసిన సంగతి తెలిసిందే. 2014, 2019 ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కో టంరెడ్డి శ్రీధర్ రెడ్డి వరుసగా రెండుసార్లు విజయ భేరి మోగించారు. కొన్ని విభేదాల నేపథ్యంలో ఆయన గత ఒకటిన్నర సంవత్సరం క్రితం అధికార పార్టీకి దూరంగా ఉండి అనంతర పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో చేరి ముచ్చటగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో మూడోసారి విజయం సాధించాలని బరిలో నిలిచారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికార పార్టీ నుంచి దూరంగా జరగడంతో నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పగించారు.దీంతో అప్పటినుంచి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆదాల ప్రభాకర్ రెడ్డి విస్తృతంగా పర్యటిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. గతంలో సర్వేపల్లి నియోజకవర్గం లో రెండుసార్లు, అల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించి సీనియర్ నాయకులుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఒకసారి లోక్ సభ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన ఆదాల ప్రభాకర్ రెడ్డి అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మేకపాటి రాజమోహన్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. తన రాజకీయ జీవితంలో ఆదాల ప్రభాకర్ రెడ్డి ఒకే ఒక్కసారి మాత్రమే ఓటమి పాలయ్యారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఈసారి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని ఓడించి తన బలమేందో చూపించాలని ఆదాల ప్రభాకర్ రెడ్డి సర్వశక్తుల పోరాడారు.

. నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జిగా ఆయనకు అధికార పార్టీ కూడా పూర్తిస్థాయిలో సహకారం అందించి పెద్ద ఎత్తున నెల్లూరు రూరల్ కు నిధులను మంజూరు చేశారు. గత ఒకటిన్నర సంవత్సరాలగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో గెలుపొందాల అన్న లక్ష్యంతోనే ఆ దాల ప్రభాకర్ రెడ్డి పకడ్బందీ వ్యూహంతో ఎన్నికలకు సిద్ద మయ్యారు. ఎన్నికలకు సంబంధించి పెద్ద ఎత్తున ఎన్నికల ఖర్చును కూడా భరించారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉండటంతో ఆయనను ఓడించడం కాస్త కష్టమైన తనకున్న ట్రాక్ రికార్డుతో కోటంరెడ్డిని ఓడించాలన్న పట్టుదల ఆదాలలో కనిపించింది. అలాగే మలిరెడ్డి సోదరులతో పాటు ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఆదాలకు అండగా నిలవడంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో హెూరాహెూరి గా పోటీ జరిగింది. టిడిపికి సంబంధించి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పోల్ మేనేజ్ మెంట్ లో తమకున్న అనుభవంతో విజయమంత మయ్యారు. నెల్లూరు రూరల్ లోని 26 డివిజన్ లతోపాటు 18 గ్రామపంచాయతీలో టిడిపి, వైసిపి నేతలు అదే స్థాయిలో ఎన్నికల్లో తలపడ్డారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ విజేతపై నేడు ఉత్కంఠ నెలకొని ఉంది. ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు మేమే గెలుస్తామంటూ బయట ప్రచారం చేసుకుంటున్నారు. జూన్ 4న వెలువడనున్న ఫలితాల్లో నెల్లూరు రూరల్ విజేత ఎవరో తేలనుంది.

# ఆత్మకూరులో అనాదిగా పరష్కారానికి నోచుకోని సమస్యలు

## -కాబోయే ఎమ్మెల్యేకు సవాళ్ళు

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** 1952లో ఏర్పడిన ఆత్మకూరు నియోజకవర్గంలో ఎందరెందరో ఉద్దండులు శాసనసభ్యులుగా ఎన్నికకావడం, పలువురు ప్రముఖులు ఇక్కడ పోటీచేసి పరాజయం పొందడం,పలువురు మంత్రులుగా పదవులు పొందడం జరుగగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి హయాంలో అనూహ్యంగా నిధులు సాధించి అనేక మౌళివసతులు , విద్యాసంస్థలు, ఉన్నతమైన హాస్పిటల్ తదితరాలు సమకూరగా మిగతా పాలకుల హయాంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉండడంతోపాటు ఆశించిన అభివృద్ధి జరగలేదని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. అనాదిగా అనేకానేక సమస్యలు పెండింగ్లో ఉండడం, ఆశించిన అభివృద్ధి జరుగకపోగా ఈనియోజకవర్గానికి తలవనితలంపుగా రెండేళ్ళ క్రితం ఎమ్మెల్యే అయిన మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని సమస్యలను సర్వేచేయించి తగిన ప్రతిపాదనలు రూపొందించి ముఖ్యమంత్రికి అందజేశారు. మంత్రిగా ఉన్న మేకపాటి గౌతంరెడ్డి ఒక పరిశ్రమను ఆత్మకూరుకు రప్పించి పారిశ్రామిక పార్కును ప్రారంభించగా వచ్చిన ఆ ఒక్క పరిశ్రమను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమ జిల్లాలోని బద్వేలుకు తరలించగా అక్కడి బోర్డులు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ఇతర పరిశ్రమలు తేవాలని, ఇక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికంగా సాధించాలన్న యోచనతో ప్రతిపాదనలు రూపొందించిన గౌతంరెడ్డి ఆకస్మిక మృతితో ఎవరూ ఊహించని ఈసంఘటనతో అనివార్యమై ఉప ఎన్నికలు జరుగగా ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా పోటీచేసి శాసనసభ్యులయ్యారు. ఆయన రాజకీయాలకు కొత్త అయినా, అనుభవం లేకున్నా విద్యాధికుడు, యువకుడుగా అన్న వారసుడుగా వచ్చి అశేషప్రజాదరణ పొంది ప్రత్యేక పరిస్థితుల్లో శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. అనాదిగా మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక అవసరాలుండగా ఎంతో ప్రాధాన్యత పొందిన ఎమ్మెల్యేలు కూడా అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి, అవసరాలు తీర్చడానికి పెద్దగా కృషిచేయలేదని పలువురు భావిస్తుంటారు. కాంగ్రెస్ హయంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ,ఉమ్మడిరాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా వ్యవహరించిన ఆనం రామనారాయణరెడ్డి హయాంలో మాత్రం గణనీయంగా నిధులు రావడం, అభివృద్ధి చేయడం జరిగింది. అనంతరం ఇక్కడ తొలిదపాగా వైసిపి ఎమ్మెల్యేగా గెలిచిన మేకపాటి గౌతంరెడ్డి రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి రానందున ఏమీ అభివృద్ధి



సాధించలేకపోయారు. అయితే 2019లో గౌతంరెడ్డి ఇక్కడే వైసిపి తరపున ఎమ్మెల్యేగా గెలుపొందడం, అత్యంతకీలకశాఖల మంత్రి పదవి పొందగా తొలిరెండేళ్ళు పెద్దగా సాధించిన అభివృద్ధిలేకపోగా అనంతరం అన్ని అంశాలపట్ల అవగాహన పెంపొందించుకొని అభివృద్ధి, అవసరాలుకు, సమస్యల పరిష్కారానికి అనేక ప్రతిపాదనలు చేసి వాటిని ఆచరణలోకి తెచ్చే యత్నంలో ఉన్న తరుణంలో ఆకస్మికంగా మృతిచెందారు. అనేక ప్రధానసమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎంతో సన్నిహితుడైన గౌతంరెడ్డి ఆశయసాధన లక్ష్యంగా, ఆత్మకూరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలన్న ఆశయంగా రాజకీయాల్లో అడుగుపెట్టిన విక్రమ్‌రెడ్డికి అనేక సమస్యలు స్వాగతం పలికాయి. ఆయన అన్నింటిని నిశితంగా పరిశీలించి తమ అన్న ఇచ్చిన హామీలు గుర్తించి, ఆశీస్సులు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికప్రాధాన్యత ఇచ్చేలా యత్నించి అన్నింటికీ పరిష్కారం చూపాలన్న ఆకాంక్ష ప్రజల్లో మెండుగా ఉంది. ఆత్మకూరు నియోజకవర్గంలో సమగ్రసోమశిల లక్ష్యం నెరవేరడం లేదు. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం పురోగతి సాధించడం లేదు. డివిజన్‌కేంద్రంగా ఉన్న ఆత్మకూరులో నిధులు మంజూరై పనులు ప్రారంభించినా అనేక భవనాలు పూర్తికావడం లేదు. ఇంత పెద్ద పట్టణంలో కనీసం బస్టాండు వద్ద షెల్టరు లేక ప్రయాణీకులుఏడాదిగా ఇబ్బందులుపడుతుండగా ఎంజిఆర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో మేకపాటి కుటుంబీకులు స్వంత నిధులు దాదాపు4కోట్ల రూపాయలు వెచ్చించి బస్టాండు నిర్మాణం చేపట్టారు. నిలిచిపోయిన రోడ్ల పనులు అరాకొరాగా చేశారు. జిల్లా హాస్పిటల్ ఇక్కడ ఉండగా లక్ష్యంమేరకు పరికరాలు, బెడ్‌లు, వైద్యులు, సిబ్బంది లేరు. అనేక విద్యాసంస్థల , వసతిగృహాల భవనాలకు ప్రహరీగోడలు లేవు. అందరికీ తాగు,సాగునీరు అందడం లేదు. సోమశిల, ఏఎస్‌పేట పర్యాటకకేంద్రాలుగా అభివృద్ధి చేసే పరిస్థితి లేదు. టిడ్కో గృహాలు నిర్మించి ఐదేళ్ళయినా లబ్దిదారులకు అందించకపోగా ఏడాదిక్రితం లబ్దిదారులకు స్వాధీనం చేసినా అక్కడ తాగునీరు, బడి,గుడి,మశీదు,అంగన్‌వాడీ కేంద్రం, పార్కు తదితర గతంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు గృహాలు మంజూరు కాలేదని అందరూ ఆవేదన చెందుతున్న తరుణంలో నుడా పుణ్యాన గృహాలు మంజూరయ్యాయి. నిధులు చాలవన్న భావనతో గృహనిర్మాణం ముందుకు సాగడంలేదు. అతిథిగృహం, పార్కు తదితరాలకు మోక్షం లేదు. మినీట్యాంక్‌బండ్ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. పరిశ్రమల మంత్రిగా గౌతంరెడ్డి ఒకే ఒక పరిశ్రమను ఆత్మకూరు మండలం నారంపేట వద్ద ఏర్పాటుచేసేలా మంజూరుచేయిస్తే దాన్ని కడపజిల్లాకు తరలించగా మరో పరిశ్రమ సాధిస్తామని గౌతంరెడ్డి హామీ ఇచ్చి ఉన్నారు. ఆ హామీ నెరవేరలేదు. ఆత్మకూరు మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు నిధులు లేవు. మున్సిపాలిటీలో కనీస వసతులు లేవని అందరూ వాపోతున్నారు. పెన్నానదిపై దాదాపు 60కోట్ల రూపాయలతో భారీ వంతెన నిర్మించగా అనుసంధానంగా రోడ్డు నిర్మించనందున ఈమార్గంలో హైదరాబాదునుండి తిరుపతి, చెన్నైలకు రవాణా సాగించే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలు అవసరమై ఉన్నాయి. ఆత్మకూరు పట్టణంలో మెయిన్‌రోడ్డుకిరువైపులా వక్ఫ్, ఎండోమెంట్ స్థలాలుండగా ఆశాఖల సమన్వయంతో రోడ్డు విస్తరించి దుకాణాల సముదాయాలతో జనాలకు అవసరమైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. పెండింగ్ భవనాలను పూర్తిచేయించి ఆర్డీవో, తహశీల్దారు తదితర కార్యాలయాలను అక్కడికి తరలించేందుకు అవసరమైన నిధులు కేటాయించాల్సి ఉంది. ఇంకా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా యత్నించి సమస్యల పరిష్కారానికి కృషిచేసి కొండంత ఆశలు పెట్టుకున్న ప్రజలకు ప్రయోజనం కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు. అందునా నూతన ఎమ్మెల్యే పదవీగడువు రెండేళ్ళే అయినందున ఆయన వేగవంతంగా ఈ సమస్యలపై దృష్టి సారించి ఫలితం సాధించాల్సి ఉండగా ఫలితమివ్వలేదు. ఇటీవలనే సార్వత్రిక ఎన్నికలు జరిగిన విషయం విధితమే. మరి కాబోయే నూతన ఎమ్మెల్యే ఎవరో, ఈసమస్యలసవాళ్ళను ఎలా అధిగమిస్తారో, నూతన పాలకులునెలా స్పందిస్తారో, ఏమాత్రం పరిష్కరిస్తారో చూడాల్సి ఉంది.